# తొలివెలుగు

జాతీయ దిన పత్రిక

మన భాష.. మన పత్రిక..

https://tholivelugu.com/

హైదరాబాద్ సంపుటి:01 సంచిక: 52 4-3-2026 వెల: రూ.2/- పేజీలు: 06



విలేకరులు కావలెను

తొలివెలుగు జాతీయ దిన పత్రిక మన భాష.. మన పత్రిక..

www.epaper.tholivelugu.com

Contacts

తెలంగాణ

94911 34365

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో

తొలివెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు.


# యుద్ధకాండ



## ఇరాన్ పగ్గాలు చేపట్టిన ఖమేనీ కుమారుడు ముజ్తబా

- ఇరాన్ కొత్త అత్యున్నత నేతగా ముజ్తబా ఖమేనీ
- తండ్రి మరణం తర్వాత కుమారుడికి అధికార పగ్గాలు
- సైన్యం ఒత్తిడితోనే నియామకం జరిగిందన్న వార్తలు
- ఇరాన్‌లో వారసత్వ రాజకీయాలపై తీవ్ర విమర్శలు

- మంటల్లో చిక్కుకున్న రియాద్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం
- సౌదీలోని యూఎస్ దౌత్య కార్యాలయంపై ఇరాన్ డ్రోన్ దాడులు
- యూఏఈలో చమురు కేంద్రంపై కూడా
- లెబనాన్‌లో ఇజ్రాయెల్ భూతల పోరు
- అవసరమైతే ఇరాన్‌లో కూడా: ట్రంప్
- టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణుల వర్షం
- అధ్యక్ష, భద్రతా మండలి భవనాలు ధ్వంసం
- ఐఆర్‌జీసీ కమాండ్ సెంటర్ కూడా: యూఎస్



దుబాయ్: పశ్చిమాసియాలో పోరు తారస్థాయికి చేరుతోంది. సుప్రీం నేత ఖమేనీ హత్యతో రెచ్చిపోయిన ఇరాన్ ప్రతీకార దాడుల తీవ్రతను నానాటికీ పెంచుతోంది. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై మరింతగా విరుచుకుపడుతోంది. మంగళవారం సౌదీ అరేబియాలోని రియాద్‌లో ఉన్న అమెరికా దౌత్య కార్యాలయంపై డ్రోన్ దాడులకు దిగింది. దాంతో భారీగా మంటలంటుకుని కార్యాలయ భవనం దెబ్బ తిన్నట్టు సమాచారం. యూఏఈలో ఫుజైరాలోని చమురు కేంద్రంపైనా ఇరాన్ డ్రోన్ దాడికి దిగింది. ఖతర్‌లో అల్ ఉదెయిద్‌లోని అమెరికా వైమానిక స్థావరాన్ని రెండు క్షిపణులు తాకాయి. ఈ నేపథ్యంలో కువైట్, బహ్రెయిన్, ఇరాక్, ఖతర్, జోర్డాన్, యూఏఈల్లోని తమ దౌత్య కార్యాలయాల నుంచి సిబ్బందిని అమెరికా ఉపసంహరిస్తోంది. దాదాపు పశ్చిమాసియా దేశాల్లోని అమెరికన్లు తక్షణం ఆయా దేశాలను వీడాలని సూచించింది.



## అవయవదానంలో ఏపీ స్థానం ఎంతంటే...!

- అవయవదానంలో దేశంలో ఏపీ ఆరో స్థానంలో నిలిచిందన్న మంత్రి సత్యకుమార్ యాదవ్
- గత రెండు నెలల్లో 64 మందికి అవయవ మార్పిడి జరిగినట్లు వెల్లడి



## ఇరాన్ తాజాగా చర్చలకు ప్రయత్నించింది...

- ఇప్పటికే చాలా ఆలస్యమైందని చెప్పాను: ట్రంప్
- ట్రూత్ సోషల్ లో ట్రంప్ పోస్ట్
- ఇరాన్ వాయుసేన, నావికాదళం, రక్షణ వ్యవస్థలు ధ్వంసమైనట్లు వెల్లడి
- ఆ దేశ నాయకత్వం కూడా తుడిచిపెట్టుకుపోయిందన్న అమెరికా అధ్యక్షుడు



## ఉండవల్లిలో లోకేశ్ ఆత్మీయ విందు..

- నెల్లూరు, తిరుపతి నేతలతో సందడి
- కుటుంబ సభ్యులతో కలిసి హాజరైన ప్రజాప్రతినిధులు
- సమస్యల పరిష్కారంపై నేతలకు వ్యక్తిగత నివేదికల పంపిణీ
- విందుకు వచ్చిన మహిళలకు మంగళగిరి పట్టు చీరలు బహుకరించిన మంత్రి

2లో

# గ్రామీణాభివృద్ధి పనులపై ప్రధాన దృష్టి

- విస్తృతంగా మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం
- సీఎం-డిప్యూటీ సీఎం భేటీలో కీలక చర్చలు
- తాజా రాజకీయ పరిణామాలపైనా..
- రాజ్యసభ ఖాళీల భర్తీపై మాటామంతీ
- నామినేటెడ్ నియామకాలు వేగవంతం
- లడ్డూపై మండలిలో వైసీపీ కుయుక్తులను దీటుగా ఎదుర్కోవాలని నిర్ణయం

అమరావతి ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. మంగళవారం ఉదయం 11.30 గంటలకు ఉండవల్లిలోని సీఎం నివాసానికి వెళ్లిన జనసేనాని.. సుమారు రెండు గంటలపాటు చర్చలు జరిపారు. ప్రధానంగా.. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరిగినట్లు సమాచారం. జల్ జీవన్ మిషన్, రాష్ట్రవ్యాప్తంగా మ్యాజిక్ డ్రెయిన్లు, గ్రామీణ రోడ్ల నిర్మాణం-నిర్వహణ వంటి అంశాలు చర్చకు వచ్చాయి. తాజా బడ్జెట్‌లో జల్‌జీవన్ మిషన్ కింద రూ.4 వేల కోట్లు కేటాయించిన నేపథ్యంలో పనుల పురోగతిపై ముఖ్యమంతితో డిప్యూటీ సీఎం చర్చించారు. గత ప్రభుత్వ

2లో



## తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే అత్యధికం.. రికార్డుస్థాయిలో విద్యుత్ వినియోగం

- 18,139 మెగావాట్ల విద్యుత్ వినియోగించినట్లు విద్యుత్ శాఖ వెల్లడి
- భవిష్యత్తు విద్యుత్ అవసరాలకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించిన భట్టివిక్రమార్క
- డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు వెల్లడి

# కలెక్టర్ల కదలండి

- కలెక్టర్ల సదస్సు ముగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- అనర్హులకు లబ్ధి చేకూరకుండా చర్యలు
- ఫేషియల్ రికగ్నిషన్‌తో ఆసరా పథకం నుంచి 3 లక్షల మంది అనర్హుల తొలగింపు
- కలెక్టర్లు నెలలో 10 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి..లేకపోతే చర్యలు
- వారానికి ఒకసారి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేయాలి





## మళ్లీ ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యే ..

- ఆలయంలో కేశినేని చేతి నుంచి పట్టువస్త్రాలు లాక్కున్న కొలికపూడి
- నెమలి వేణుగోపాలస్వామి కల్యాణోత్సవంలో ఘటన
- ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట
- అధిష్ఠానం జోక్యం చేసుకున్నా వీడని నేతల మధ్య విభేదాలు

# ఇరాన్ పగ్గాలు చేపట్టిన ఖమేనీ కుమారుడు ముజ్తబా

పశ్చిమాసియా రాజకీయాల్లో సంచలనం చోటుచేసుకుంది. ఇరాన్ అత్యున్నత ఆధ్యాత్మిక నేతగా (సుప్రీం లీడర్) అయతొల్లా అలీ ఖమేనీ కుమారుడు ముజ్తబా ఖమేనీ నియమితులైనట్లు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇటీవల అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో అలీ ఖమేనీ మరణించిన నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం సుప్రీం లీడర్‌ను మత పెద్దల సభ 'అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్' ఎన్నుకోవాల్సి ఉంటుంది. అయితే, ఇరాన్ శక్తివంతమైన సైనిక విభాగం 'ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్' (×=+జ) తీవ్ర ఒత్తిడి మేరకే 56 ఏళ్ల ముజ్తబాను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు 'ఇరాన్ ఇంటర్నేషనల్' తన కథనంలో పేర్కొంది. సైన్యంతో ముజ్తబాకు ఉన్న సన్నిహిత సంబంధాలే ఆయన నియామకానికి కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. రాచరిక పాలనకు వ్యతిరేకంగా ఏర్పడిన ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్‌లో.. తండ్రి నుంచి కుమారుడికి అధికారం బదిలీ కావడం ఇదే తొలిసారి. దీంతో దేశంలో వారసత్వ రాజకీయాలు మొదలయ్యాయంటూ దేశీయంగా, అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత 27 ఏళ్లుగా తెరవెనుక రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ముజ్తబా, ఇప్పుడు నేరుగా అధికార పగ్గాలు చేపట్టడం గమనార్హం. ముజ్తబా ఖమేనీ ఇరాన్-ఇరాక్ యుద్ధంలో పాల్గొన్నారు. ఆయనకు ×=+జలో మంచి పట్టు ఉంది. అమెరికా 2019లో ఈ సైనిక విభాగాన్ని ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే సైన్యం మద్దతుతో ముజ్తబా అధికార పీఠం ఎక్కడం పశ్చిమాసియాలో కొత్త సమీకరణాలకు దారితీయవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ఉండవల్లిలో లోకేశ్ ఆత్మీయ విందు.. నెల్లూరు, తిరుపతి నేతలతో సందడి

విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ మంగళవారం రాత్రి ఉండవల్లిలోని తన నివాసంలో నెల్లూరు, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గాల ప్రజాప్రతినిధులకు ఆత్మీయ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమం రాజకీయాలకు దూరంగా, ఒక కుటుంబ వేడుకలా ఆద్యంతం సందడిగా సాగింది. ప్రజాప్రతినిధులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ విందులో పాల్గొన్నారు. విందుకు హాజరైన ప్రతి ఒక్కరినీ మంత్రి లోకేశ్ పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. వారి పిల్లలతో సరదాగా ముచ్చటిస్తూ చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విందుకు హాజరైన మహిళలకు, నేతల కుటుంబ సభ్యులకు మంగళగిరి పట్టుచీరలను బహుమతిగా అందించి ప్రత్యేకంగా గౌరవించారు. ఈ కార్యక్రమం కేవలం పలకరింపులకే పరిమితం కాలేదు. తనదైన పనితీరును చాటుతూ, ప్రజాప్రతినిధులు గతంలో తన దృష్టికి తెచ్చిన సమస్యల పరిష్కారంపై లోకేశ్ ఒక నివేదికను సిద్ధం చేశారు. ఏ పనులు పూర్తయ్యాయి, ఏవి పెండింగ్‌లో ఉన్నాయి, వాటి కారణాలు ఏమిటనే వివరాలతో కూడిన రిపోర్టులను సంబంధిత నేతలకు స్వయంగా అందజేశారు. ఈ ఆత్మీయ కలయికలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పి.నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో పాటు పలు నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు తమ కుటుంబాలతో కలిసి పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే అత్యధికం.. రికార్డుస్థాయిలో విద్యుత్ వినియోగం

తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే మంగళవారం అత్యధిక విద్యుత్ వినియోగం నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు 18,139 మెగావాట్ల విద్యుత్ వినియోగించినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. వేసవి కాలం సమీపించిన నేపథ్యంలో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గరిష్ఠస్థాయికి చేరుకుంది. విద్యుత్ అధికారులతో మల్లు భట్టివిక్రమార్క భేటీ అయ్యారు. సమర్థంగా విద్యుత్ పంపిణీ చేస్తున్న సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భవిష్యత్ విద్యుత్ అవసరాలకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కాగా వేసవికాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. దీంతో గృహ, కార్యాలయాల్లో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతుంది. వ్యవసాయ రంగానికి కూడా విద్యుత్ వినియోగం పెరిగింది. దీనితో రాష్ట్రంలో రోజురోజుకు విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరగడం కూడా అధిక విద్యుత్ వినియోగానికి మరో కారణంగా చెప్పవచ్చు. రాష్ట్రంలో పరిశ్రమల అవసరాలకు కూడా విద్యుత్ వినియోగం అధికమవుతోంది.

## ఇరాన్ తాజాగా చర్చలకు ప్రయత్నించింది...

యుద్ధం మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ తాజాగా తమతో చర్చలు జరిపేందుకు సిద్ధమైందని, కానీ అందుకు సమయం మించిపోయిందని ట్రంప్ స్పష్టం చేశారు. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య భీకర దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఈ విషయంపై స్పందించారు. "ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ (వాయు రక్షణ వ్యవస్థ), ఎయిర్ ఫోర్స్ (వాయుసేన), నేవీ (నావికాదళం) తుడిచిపెట్టుకుపోయాయి. ఇరాన్ నాయకత్వాన్ని తుదముట్టించాం. ఇప్పుడు వారు మాతో మాట్లాడాలని కోరుకుంటున్నారు. తాజాగా ఇరాన్ చర్చలు జరిపేందుకు ప్రయత్నించింది. దానికి నేను 'టూ లేట్' (ఇప్పటికే చాలా ఆలస్యమైంది) అని సమాధానమిచ్చాను" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. వాషింగ్టన్ పోస్ట్‌లో 'ట్రంప్ డాక్ట్రిన్' పేరుతో వచ్చిన ఒక విశ్లేషణాత్మక కథనానికి స్పందనగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకోగా, అమెరికా సైనిక చర్యలు కొనసాగుతున్నాయి. ఇరాన్ సైనిక శక్తి, నాయకత్వం తీవ్రంగా నష్టపోయాయని, యుద్ధం మరికొన్ని వారాల పాటు కొనసాగే అవకాశం ఉందని ట్రంప్ అంచనా వేశారు.

# యుద్ధకాండ

(మొదటి పేజీ తరువాయి)

ఇజ్రాయెల్‌పై హెజ్బొల్లా దాడులు రెండో రోజూ కొనసాగాయి. దాంతో ఇజ్రాయెల్ సైనిక దళాలు మంగళవారం దక్షిణ లెబనాన్‌లోకి ప్రవేశించి భూతల దాడులకు దిగడంతో పోరు కీలక మలుపు తిరిగింది. 80కి పైగా సరిహద్దు గ్రామాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలాలని లెబనాన్ సూచించింది. ఇప్పటిదాకా 55 మందికి పైగా మరణించినట్టు లెబనాన్ పేర్కొంది. ఇజ్రాయెల్‌తో బహిరంగ యుద్ధానికి సిద్ధమని హెజ్బొల్లా ప్రకటించింది. ఇరాన్ ఎయిర్, నేవీ డిఫెన్స్ వ్యవస్థలను ఇప్పటికే తుత్తునియలు చేసినట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. "పరిస్థితి చాలా దూరం వెళ్లింది. ఈ దశలో చర్చలకు ఆస్కారమే లేదు" అంటూ కుండబద్దలు కొట్టారు. అవసరమైతే ఇరాన్‌లో భూతల పోరుకు కూడా వెనకాడబోమని సంకేతాలిచ్చారు! దాడులను ముమ్ముందు మరింత తీవ్రతరం చేస్తామని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రకటించారు. అమెరికాతో కలిసి ఇరాన్‌పై సోమవారం రాత్రంతా ఇజ్రాయెల్ నిరంతరాయంగా దాడులు కొనసాగించింది. దాంతో బాంబులు, క్షిపణి దాడులతో టెహ్రాన్ దద్దరిల్లిపోయింది. నగరంలో ఎక్కడ చూసినా భారీగా వెలువడుతున్న మంటలు, ఎగసిపడుతున్న పొగ కనిపిస్తున్నాయి.

ఇరాన్ అధ్యక్ష భవన ప్రాంగణంతో పాటు దేశ అత్యున్నత జాతీయ భద్రతా మండలి ప్రధాన కార్యాలయం తదితరాలపై పెద్దపెట్టున దాడులు జరిగాయి. యునెస్కో వారసత్వ కట్టడాల జాబితాలోని చారిత్రక గోలెస్తాన్ ప్యాలెస్ కూడా దాడుల్లో బాగా దెబ్బతింది. రివల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్‌జీసీ) కమాండ్ సెంటర్‌ను కూడా భస్మీపటలం చేసినట్టు అమెరికా ప్రకటించింది. కెర్మన్ ప్రావిన్సులో సైనిక స్థావరంపై జరిగిన దాడిలో 13 మంది సైనికులు మరణించినట్టు ఇరాన్ పేర్కొంది. ఇరాన్‌లో మృతులు 787కు చేరినట్టు స్థానిక రెడ్‌క్రాస్ సొసైటీ ప్రకటించింది. కువైట్‌పై ఆదివారం నాటి ఇరాన్ దాడుల్లో గాయపడ్డ మరో ఇద్దరు అమెరికా సైనికులు మంగళవారం మరణించారు. దాంతో ఇప్పటిదాకా మరణించిన అమెరికా సైనికుల సంఖ్య ఆరుకు పెరిగింది. జెరూసలేం: ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌ను ఎన్నుకునేందుకు 'అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్' సమావేశమైన భవనంపై ఇజ్రాయెల్, అమెరికా మంగళవారం రాత్రి భారీ స్థాయిలో బాంబు దాడులు జరిపాయి. ఇజ్రాయెల్‌తో పాటు ఇరాన్ స్థానిక మీడియా సంస్థలు కూడా దీన్ని ధ్రువీకరించాయి. కమిటీలోని 88 మంది సభ్యుల్లో చాలామంది దాడిలో చనిపోయినట్టు ఇజ్రాయెల్ వార్తా సంస్థ జెరూసలేం పోస్ట్ చెప్పుకొచ్చింది. ఇరాన్ మాత్రం ఆ వార్తలను ధ్రువీకరించలేదు. దాడి సమయంలో భవనంలో ఎవరూ లేరని కూడా వార్తలొస్తున్నాయి. ఇజ్రాయెల్ దాడుల భయంతో టెహ్రాన్‌లో కాకుండా దక్షిణాది నగరమైన కోమ్‌లో ఈ భేటీ జరిగినట్టు చెబుతున్నారు. దాడుల్లో పూర్తిగా దెబ్బతిన్న భవనం తాలూకు వీడియో ఫుటేజీ స్థానిక మీడియాలో దర్శనమిచ్చింది. ప్రపంచ చమురు రవాణా లో 20 శాతం దాకా జరిగే కీలక హోర్మూజ్ జలసంధిని మూ సేస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. నిషేధాన్ని ఉల్లంఘించి ఆ మార్గం గుండా వెళ్లేందు కు ప్రయత్నించే నౌకలకు నిప్పు పెట్టి ముంచేస్తామని రివల్యూషనరీ గార్డ్స్ సలహా దారు బ్రిగేడియన్ జనరల్ ఇబ్రహీం జబ్బా రీ హెచ్చరించారు. దాంతో హో ర్మూజ్ గుండా చమురు రవా ణా పూర్తిగా నిలిచిపోయింది. 220 పై చిలుకు చమురు నౌకలు అక్కడికి సమీపంలోనే ఆగిపోయాయి.

## అవయవదానంలో ఏపీ స్థానం ఎంతంటే...!

అవయవదానంలో ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయిలో ఆరో స్థానంలో నిలిచిందని ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తాజా గణాంకాల్లో ఈ విషయం వెల్లడైందని ఆయన పేర్కొన్నారు. జీవన్‌దాన్ కార్యక్రమంపై ఆయన నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అవయవదానంపై ప్రజల్లో అవగాహన గణనీయంగా పెరిగిందని అన్నారు. ఈ ఏడాది తొలి రెండు నెలల్లోనే 18 మంది బ్రెయిన్ డెడ్ అయిన దాతల నుంచి సేకరించిన అవయవాలతో 64 మందికి పునర్జన్మ లభించిందని మంత్రి వివరించారు. గతంతో పోలిస్తే ఇది చాలా మెరుగైన స్పందన అని పేర్కొన్నారు. గతేడాది (2025లో) 93 మంది దాతల ద్వారా 301 అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 5,000 మంది వివిధ అవయవాల కోసం జీవన్‌దాన్‌లో నమోదు చేసుకుని ఎదురుచూస్తున్నారని, వీరిలో 50 ఏళ్లలోపు వారే అధికంగా ఉన్నారని వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవయవ మార్పిడి శస్త్రచికిత్సల సంఖ్యను మరింత పెంచాలని అధికారులను మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా, అవయవ మార్పిడికి అనుమతి ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల సంఖ్యను ఇప్పటికే 3 నుంచి 9కి పెంచినట్లు గుర్తుచేశారు. అవయవదానం చేసిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## గ్రామీణాభివృద్ధి పనులపై ప్రధాన దృష్టి

హయాంలో జల్‌జీవన్ మిషన్ స్కీంను పూర్తిగా పక్కన పెట్టేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ పథకాన్ని తిరిగి గాడిలో పెట్టారు. రోజుకు ఒక్కో వ్యక్తికి 55 లీటర్ల తలసరి నీటి వినియోగ లక్ష్యాన్ని చేరేలా జల్ జీవన్ మిషన్‌కు రూపకల్పన చేశారు. దీని ద్వారా 100 శాతం గ్రామాలకు రక్షిత నీరు అందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పవన్ కల్యాణ్ వివరించారు.

సమావేశంలో తాజా రాజకీయ పరిణామాలపైనా చర్చ జరిగినట్లు సమాచారం. రాష్ట్రంలో త్వరలో ఖాళీ అవుతున్న నాలుగు రాజ్యసభ స్థానాలకు అభ్యర్థుల ఎంపిక కూడా ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. సామాజిక సమీకరణల ఆధారంగా మూడు పార్టీల నడుమ సమతుల్యం పాటిస్తూ అభ్యర్థుల ఎంపిక జరపాలని చంద్రబాబు, పవన్ ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు పూర్తయిందని.. ఇంకా పలు నామినేటెడ్ పదవులు భర్తీ చేయాల్సి ఉందని, వాటిని వేగవంతం చేయాలని నిర్ణయించారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తీరుపైనా నేతలు చర్చించుకున్నారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి అంశాన్ని పక్కదారి పట్టించేందుకు వైసీపీ శాయశక్తులా ప్రయత్నిస్తోందని పవన్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. బుధవారం శాసనమండలిలో ఈ అంశంపై చర్చ జరగనున్నందున.. సభలో వైసీపీ కుయుక్తులను దీటుగా ఎదుర్కొనేలా కూటమి సభ్యులకు దిశానిర్దేశం చేయాలని ఉభయులూ నిర్ణయించారు.

## మళ్లీ ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యే ..

విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. టీడీపీ అధిష్ఠానం జోక్యం చేసుకున్నా చక్కబడని ఈ వివాదం, తాజాగా దైవ సన్నిధిలో ప్రొటోకాల్ రచ్చకు దారితీసింది. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం నెమలి వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో ఎంపీ చేతిలో ఉన్న పట్టువస్త్రాలను ఎమ్మెల్యే కొలికపూడి బలవంతంగా లాక్కోవడం హాట్ టాపిక్ అయింది. నిన్న రాత్రి జరిగిన స్వామివారి కల్యాణానికి ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే కొలికపూడి తమ సతీమణులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా, స్వామివారికి సమర్పించే పట్టువస్త్రాలను ఆలయ పురోహితులు ఎంపీ చిన్ని దంపతులకు అందజేశారు. అయితే, తనకు కూడా వస్త్రాలు ఇవ్వాలని ఎమ్మెల్యే పట్టుబట్టారు. ప్రొటోకాల్ ప్రకారం ఒకరికే ఇస్తారని చెప్పిన ఆలయ అధికారులు, ఆయనకు తలంబ్రాలు అందించారు. దీంతో అసంతృప్తికి గురైన ఎమ్మెల్యే కొలికపూడి, ఎంపీ చేతిలోని పట్టువస్త్రాలను బలవంతంగా లాక్కుని తన తలపై పెట్టుకున్నారు. ఈ అనూహ్య పరిణామంతో అక్కడున్న భక్తులు నివ్వెరపోయారు. ఎంపీ వర్గీయులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుని, తోపులాటకు దారితీసింది. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. ఎంపీ కేశినేని చిన్ని తన వర్గీయులను వారించి వివాదాన్ని సద్దుమణిగేలా చేశారు. అనంతరం కల్యాణ మండపంలో ముందు వరుసలో ఎమ్మెల్యే దంపతులు, వెనుక వరుసలో ఎంపీ దంపతులు కూర్చున్నారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటుచేశారు.



# కలెక్టర్ల కదలండి



హైదరాబాద్: ప్రతి ప్రభుత్వ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించేందుకు వీలుగా ఫేషియల్ రికగ్నిషన్ (ముఖ గుర్తింపు) సాంకేతికతను వినియోగంలోకి తీసుకుని రావాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అర్హులకు కచ్చితంగా లబ్ధి జరగాలని, అదే సమయంలో అనర్హులు లబ్ధి పొందకూడదని తేల్చి చెప్పారు. ఆసరా పెన్షన్ల పథకం అమలులో ఫేషియల్ రికగ్నిషన్ సాంకేతికతను అమల్లోకి తెచ్చి 3 లక్షల మంది అనర్హుల పేర్లు తొలగించామని వెల్లడించారు. సాంకేతికతను సరిగ్గా వినియోగించుకోక పోవడం వల్లే ఇంత పెద్ద సంఖ్యలో అనుచిత లబ్ధి పొందారని చెప్పారు. కలెక్టర్లు ప్రతి నెలా కనీసం 10 రోజులు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లాలని ఆదేశించారు. ఇసుక అక్రమ మైనింగ్ జరిగినట్లు తెలిస్తే వెంటనే ఆ జిల్లా కలెక్టర్, ఎస్పీని సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళిక పేరుతో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించతలపెట్టిన 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం సచివాలయంలో జిల్లా కలెక్టర్ల సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'ప్రభుత్వం సేకరించిన రూ.3,900 కోట్ల విలువైన బియ్యం మిల్లర్ల దగ్గరే ఉంది. వాటిని రికవరీ చేసేందుకు అవసరమైతే కేసులు పెట్టాలి. కొన్ని జిల్లాల్లో ఇసుక మాఫియా అక్రమ మైనింగ్ చేస్తున్నట్లు సమాచారం ఉంది. ఎక్కడ ఇసుక మాఫియా ఉన్నా, అక్రమ మైనింగ్ జరిగినట్లు తెలిసినా వెంటనే ఆ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీని సస్పెండ్ చేస్తాం. అవకతవకలకు తావు లేకుండా రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ జరిగేలా పర్యవేక్షించాలి. జనల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీ, మామునూర్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులతో పాటు ప్రభుత్వం చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలి. తెలంగాణ రైజింగ్ విజన్ అమలులో జిల్లా కలెక్టర్లు నూటికి నూరు శాతం భాగస్వాములు కావాలి. ఈ ప్రభుత్వం మిమ్మల్ని నిశితంగా గమనిస్తుంది. మీరు మంచి పని చేస్తే మిమ్మల్ని అభినందిస్తుంది. వార్షిక పనితీరు నివేదిక ఆధారంగా అవార్డులు, రివార్డులుంటాయి. జూన్‌లో కలెక్టర్ల పనితీరుపై మరోసారి సమావేశం నిర్వహిస్తాం.. ' అని సీఎం చెప్పారు. '99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అత్యంత బాధ్యతతో, ఫలితాలపై దృష్టి సారించి అమలు చేయాలి. ఈ మూడు నెలలు ప్రతి కలెక్టర్ పనితీరుకు కొలమానం. మీ సర్వీస్ కెరీర్‌కు ఇవే పునాదిగా నిలుస్తాయి. అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత కలెక్టర్లపైనే ఉంది. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లని కలెక్టర్లపై చర్యలు తీసుకుంటాం. కలెక్టర్ల పనితీరుపై ఎప్పటికప్పుడు సీఎస్ నివేదిక ఇవ్వాలి. (నెలలో 5 రోజుల కంటే తక్కువగా పర్యటించిన కొందరు కలెక్టర్ల పనితీరుపై ఈ సందర్భంగా సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు)

జాతీయ దిన పత్రిక
తొలివెలుగు
మన భాష.. మన పత్రిక..



# ఒక రూపాయి.. ఒక ప్రపంచం!

- ఆ 'రూపాయి' అనుబంధం.. మధుర జ్ఞాపకం!
- నాడు కాయిన్ బాక్సుల ముందు క్యూలైన్లు
- నేడు అరచేతిలో లోకం.. కరువైన ఆత్మీయం
- కాయిన్ బాక్స్ మోగించిన అనుబంధాల గాథ..
- ఆ రోజులే వేరు.. ఆ జ్ఞాపకాలే వేరు!
- కాయిన్ బాక్స్.. మధ్యతరగతి మనిషి మనసు విప్పిన తొలివెలుగు !
- అప్పుడు మాటలు తక్కువ.. అనుబంధాలు ఎక్కువ

గోడకు ఆనుకుని ఉండే ఒక పసుపు రంగు పెట్టె.. పైభాగంలో 'ఒక రూపాయి నాణెం వేయండి' అనే అక్షరాలు.. పక్కనే వేలాడే నలుపు రంగు రిసీవర్. చేతిలో ఒక రూపాయి నాణెం ఉంటే చాలు, ప్రపంచం మరో చివర ఉన్న మనిషితో మనసును కలిపే వంతెన అదే 'కాయిన్ బాక్స్'. నేడు స్మార్ట్‌ఫోన్ల యుగంలో టెక్నాలజీ అరచేతిలోకి వచ్చేసినా, ఆ పాత కాయిన్ బాక్స్ మోగించిన అనుబంధాల రీగీతాలు ఇప్పటికీ గుండెల్లో ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి.

**వలిగొండ, మార్చి 3 (తొలివెలుగు స్పెషల్):**




**అప్పట్లో అదొక అద్భుతం..**

ఇంటింటా ఫోన్లు లేని ఆ రోజుల్లో గ్రామాల్లో పోస్టాఫీసు, బస్టాండ్ లేదా చిన్న టీ హోటల్ పక్కన ఉండే ఆ యంత్రం చుట్టూ ఎప్పుడూ చిన్న క్యూ కనిపించేది.

**పరీక్ష ఫలితం చెప్పాలన్నా..**

ఉద్యోగం వచ్చిందని కబురు పంపాలన్నా..
ఇంట్లో అనారోగ్యం గురించి ఆరా తీయాలన్నా..
ఆ కాయిన్ బాక్స్ ముందు నిలబడాల్సిందే. లైన్ కలిసే వరకు గుండె దడ.. అవతలి వైపు నుండి "హలో" అన్న శబ్దం వినగానే కలిగే ఆ ఉపశమనం మాటల్లో చెప్పలేనిది.

**కొలిచి కొలిచి మాట్లాడిన కాలం...**

ఆ రోజుల్లో ఒక రూపాయికి విలువ ఎక్కువ. ప్రతి నిమిషం అమూల్యం. సమయం ముగిసేకొద్దీ వినిపించే 'బీప్' శబ్దం గుండెల్లో రైళ్లు పరిగెత్తించేది. అందుకే మాటలను పొదుపుగా, అర్థవంతంగా వాడేవారు.

"అమ్మ.. నేను క్షేమంగా చేరుకున్నాను" ఈ చిన్న వాక్యంలోనే అపారమైన ప్రేమ, ఆప్యాయత దాగి ఉండేది. ఫోన్ కట్ అవుతుందేమో అన్న భయంతో ప్రతి మాట హృదయాన్ని తాకేలా ఉండేది.

**ప్రేమకథలకు సాక్ష్యం.. జ్ఞాపకాల నిధి**

ఈ కాయిన్ బాక్స్‌లు ఎన్నో ప్రేమకథలకు నిశ్శబ్ద సాక్ష్యాలు. కాలేజీ విద్యార్థులు సాయంత్రం వేళల్లో ఆత్రుతగా వేచి చూడటం.. సమయం ముగిసేలోపే "రేయ్.. త్వరగా ఇంకో రూపాయి వేయ్!" అని స్నేహితులు చేసే హడావిడి.. అవన్నీ ఆ తరం మధుర జ్ఞాపకాలు.

ఒక్క కాల్ కోసం రోజంతా ఎదురుచూసే ఆ సహనం, ఆ ఆసక్తి అప్పట్లో బంధాలను మరింత గట్టిపరిచాయి.

నేటి తరం చేతిలో 'స్మార్ట్' ఫోన్ ఉండవచ్చు.. కానీ నాటి తరం చేతిలో ఆ 'రూపాయి' నాణెం సృష్టించిన ప్రపంచం మాత్రం ఎంతో గొప్పది.

కాయిన్ బాక్స్ మోగించిన ప్రతి రింగ్‌టోన్‌ ఒక యుగాన్ని మళ్లీ మనసులో వినిపిస్తూనే ఉంటుంది.

ఒక రూపాయి నిజంగా ఒక ప్రపంచమే...

**నేటి స్మార్ట్ యుగం కోల్పోయిన ఆత్మీయత?**

నేడు పరిస్థితి పూర్తిగా మారింది. చేతిలో స్మార్ట్‌ఫోన్, అపరిమిత కాల్స్, వీడియో చాట్స్ అందుబాటులోకి వచ్చాయి. కానీ సౌకర్యం పెరిగిన కొద్దీ సంబంధాల విలువ తగ్గిందా? అనే ప్రశ్న వినిపిస్తోంది. అప్పట్లో ఒక్క కాల్‌కు ఉన్న ప్రాధాన్యం.. ఇప్పుడు వేల కాల్స్ మధ్య ఎక్కడో కలిసిపోయిందనే భావన చాలామందిలో ఉంది. ఇప్పుడు పాత దుకాణాల మూలల్లో దుమ్ము పట్టి పడి ఉన్న ఆ కాయిన్ బాక్స్‌లు కేవలం యంత్రాలు కావు.. అవి ఒక తరం అనుబంధాల సాక్ష్యాలు. వీటిని మ్యూజియంలలో, పాఠశాలల్లో ఉంచి నేటి తరానికి ఆ జీవన చరిత్రను పరిచయం చేయాల్సిన అవసరం ఉంది.




## జన్మదినాన్ని ఆలయ దర్శనాలతో జరుపుకున్న ఉప్పల మనీష్

**- పాశ్చాత్య వేడుకలకు దూరంగా సాంప్రదాయ పద్ధతిలో సంబరాలు**




**రాజపేట, మార్చి 3 (తొలివెలుగు న్యూస్):** రాజపేటకు చెందిన ఉప్పల మనీష్ తన జన్మదిన వేడుకలను సోమవారం స్వగ్రామంలోనే సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించుకున్నారు. హైదరాబాద్ ఇబ్రహీంపట్నంలోని సీవీఆర్ కాలేజీలో బీటెక్ చదువుతున్న ఆయన, పుట్టినరోజు సందర్భంగా ఉదయాన్నే తలస్నానం చేసి సాంప్రదాయ దుస్తుల్లో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు గోత్రనామార్చన నిర్వహించి ఆశీర్వదించారు. అనంతరం తల్లిదండ్రులతో కలిసి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, స్వర్ణగిరి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కేక్ కట్ చేయడం, విందు కార్యక్రమాలకు దూరంగా ఉండి వికలాంగుల పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. పాశ్చాత్య ధోరణులకు భిన్నంగా ఆధ్యాత్మిక వాతావరణంలో జన్మదినాన్ని జరుపుకోవడంతో ఆయనకు పలువురు ప్రశంసలు తెలిపారు. సోషల్ మీడియా ద్వారా స్నేహితులు, బంధువులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఉత్తమ జర్నలిస్టు అవార్డుకు ఎంపికైన షేక్ జహీర్

- జర్నలిజం రంగంలో విశిష్ట ప్రతిభకు గుర్తింపు
- నిష్పక్షపాత వార్తల ప్రసారంలో ప్రత్యేక గుర్తింపు
- లయన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం
- "ఈ అవార్డు మా టీమ్‌దే" జహీర్




MINISTRY OF CORPORATE AFFAIRS GOVERNMENT OF INDIA
NITI Aayog
MSME Ministry of MSME, Govt. of India
MINISTRY OF SOCIAL JUSTICE AND EMPOWERMENT

ASIA VEDIC INTERNATIONAL CULTURE AND RESEARCH SPOORTHY ACADEMY
Approved by Government of India

ACCREDITATION & AFFILIATION
* International Accreditation Organization (IAO)
* ISO 9001: 2015 Quality Management System EGQ/2402BP/1706
Unit of UGFT Regd. Under NITI AAYOG Govt. of India DL/2024/0450260
Under Register Minister of Corporate Affairs. Govt of India. U88100DL2024NPL436650
Minister of MSME Govt.of India, DL-11-0101671
Ministry of Social Justice and Empowerment, Govt. of India, DL/00039152

Certificate
This is to Certify that,
Best Journalist of the Year Award

Regd. No.U88100DL20NPL436650
Section 8 Licence Number 160392
Approved by Government of India

SHAIK JAHEER
Journlist

Reg. No: AVIC - 22

Actively Participated in the INTERNATIONAL SEMINAR on the topic "ESTABLISHING ASIA VEDIC INTERNATIONAL CULTURE AND RESEARCH SPOORTHY ACADEMY" Oranized by AVICRSA in association with ASIA VEDIC INTERNATIONAL CULTURE AND RESEARCH SPOORTHY ACADEMY, & Peformed an Excellent contribution (instead Excellence) in the Global mission of the UNITED NATIONS ACADEMIC IMPACT

Convocation Date: 10 March, 2026

Founder & Chairman
Lion. Dr. Akkula Ramesh
ASIA VEDIC INTERNATIONAL CULTURE AND RESEARCH SPOORTHY ACADEMY

Co- Founder
Advocate Ryan Morgan Khight
Immigration Attorney U.S.A
ASIA VEDIC INTERNATIONAL CULTURE AND RESEARCH SPOORTHY ACADEMY


Co-ordiner
ASIA VEDIC INTERNATIONAL CULTURE AND RESEARCH SPOORTHY ACADEMY

**సూర్యాపేట, మార్చి 3 (తొలివెలుగు న్యూస్):** సీనియర్ జర్నలిస్టు షేక్ జహీర్ ప్రతిష్టాత్మక 'ఉత్తమ జర్నలిస్టు అవార్డు'కు ఎంపిక కావడం మీడియా రంగంలో గర్వకారణంగా నిలిచింది. జర్నలిజం రంగంలో ఆయన చూపిన విశిష్ట ప్రతిభ, నిబద్ధత, ప్రజా సమస్యలపై చురుకైన స్పందన, నిష్పక్షపాత ధోరణిని పరిగణనలోకి తీసుకుని అవార్డు కమిటీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. గత కొన్నేళ్లుగా మీడియా రంగంలో విశేష సేవలు అందిస్తున్న జహీర్, గ్రామీణ ప్రాంతాల సమస్యలు, పేదల ఇబ్బందులు, విద్య, వైద్యం, ఉపాధి వంటి కీలక అంశాలపై పలు ప్రత్యేక కథనాలు ప్రసారం చేసి సమాజంలో చైతన్యం తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. నిజాయితీ, పారదర్శకత, సమగ్రత వంటి విలువలను ఆచరణలో పెట్టి వార్తలను అందించడం ద్వారా విశ్వసనీయ జర్నలిస్టుగా ఆయన గుర్తింపు పొందారు. అవార్డు ప్రదాన కార్యక్రమం త్వరలో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేయనున్నారు. కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, మీడియా రంగ ప్రముఖులు హాజరుకానున్నారు. అవార్డు విషయమై స్పందించిన జహీర్ మాట్లాడుతూ.. "ఈ గౌరవం నా వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, మా మొత్తం టీమ్‌కు దక్కిన గుర్తింపు. ప్రజలకు నిజమైన, నిష్పక్షపాత వార్తలను అందించడం మా ధ్యేయం. ఈ పురస్కారం మా బాధ్యతను మరింత పెంచింది" అని తెలిపారు. సహచర జర్నలిస్టులు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేవలం వార్తల ప్రసారానికి పరిమితం కాకుండా, సమాజంలో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో పనిచేస్తున్న జహీర్ అన్యాయాలపై గళమెత్తడం, సామాజిక అంశాలపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందారు. మీడియా వర్గాలు ఆయనను "ప్రజల పక్షాన నిలిచే జర్నలిస్టు"గా అభివర్ణిస్తున్నాయి. ఈ ఉత్తమ జర్నలిస్టు అవార్డు, జహీర్ మీడియా ప్రయాణంలో మరో మైలురాయిగా నిలవనుంది. భవిష్యత్తులో కూడా అదే నిబద్ధతతో ప్రజాసేవ కొనసాగిస్తానని ఆయన సంకల్పం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు, సహచరులకు ఈ అవార్డు గర్వకారణంగా మారింది. పలువురు ప్రముఖులు, అభిమానులు జహీర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.




## ఇద్దరు పిల్లలను చంపి తాను ఆత్మహత్య చేసుకున్న తల్లి

- యాదాద్రి జిల్లాలో విషాదం
- మూడు పేజీల సూసైడ్ నోటు రాసిన మృతురాలు
- భర్త, అత్తింటి వేధింపుల ఆరోపణలు



**బీబీనగర్ / యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 3 (తొలివెలుగు న్యూస్):** జిల్లాలోని గొల్లగూడెం గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఇద్దరు పసిపిల్లలను చంపి తల్లి ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో విషాదఛాయలు కమ్ముకున్నాయి. పోలీసుల కథనం ప్రకారం.. బీబీనగర్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన మేకల మహేశ్ యాదవ్, ఐశ్వర్య దంపతుల మధ్య కొంతకాలంగా కుటుంబ కలహాలు కొనసాగుతున్నాయి. భర్త, అత్తింటి వారి వేధింపులు తాళలేక ఐశ్వర్య కొద్ది రోజుల క్రితం తన పుట్టింటికి వెళ్లినట్లు తెలిసింది. కుటుంబ సభ్యులు సర్దిచెప్పడంతో సోమవారం తిరిగి అత్తగారి ఇంటికి చేరుకుంది. అయితే, అదే రాత్రి ఘోర నిర్ణయం తీసుకున్న ఆమె, అందరూ నిద్రిస్తున్న సమయంలో తన ఇద్దరు చిన్నారులను దిండుతో అదిమి ఊపిరాడకుండా చేసి చంపినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం అదే ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. చనిపోవడానికి ముందు ఐశ్వర్య మూడు పేజీల సూసైడ్ నోటు రాసినట్లు పోలీసులు వెల్లడించారు. అందులో భర్తతోపాటు అత్తింటివారి వేధింపుల కారణంగానే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు పేర్కొన్నట్లు సమాచారం. తాను చనిపోయిన తర్వాత తన పిల్లలను ఎవరూ చూసుకోరనే భావనతో వారిని కూడా చంపినట్లు లేఖలో రాసినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ విషాద ఘటనతో గొల్లగూడెం గ్రామంలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది. కుటుంబ కలహాలు ఎంతటి అనర్థాలకు దారితీస్తాయో ఈ సంఘటన మళ్లీ గుర్తుచేసిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## అమెరికాలో ముఖేష్ అంబానీ భారీ కొనుగోలు!

భారత కుబేరుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ విదేశాల్లో భారీ ప్రాపర్టీని కొనుగోలు చేశారు. అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఒక భవనాన్ని కొనుగోలు చేసినట్లు సమాచారం. రియల్ డీల్ నివేదిక ప్రకారం.. న్యూయార్క్‌లోని ట్రిబెకా ప్రాంతంలో ఉన్న ఈ భవనాన్ని ఆయన 17.4 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.145 కోట్లు) వెచ్చించి సొంతం చేసుకున్నారు. ముఖేష్ అంబానీ కొనుగోలు చేసిన ఈ భవనం ట్రిబెకాలోని 11 హ్యూబర్ట్ స్ట్రీట్ లో ఉంది. టెక్ బిలియనీర్, యుబిక్విటి చైర్మన్, సీఈవో రాబర్ట్ పెరా 2018లో 20 మిలియన్ డాలర్లకు ఈ భవనాన్ని కొనుగోలు చేశారు. తర్వాత దీన్ని చిన్నపాటి మాన్షన్‌గా మార్చాలని అనుకున్నా కుదరలేదు. దీంతో ఈ భవంతి దాదాపు పదేళ్లుగా ఎటువంటి వినియోగం లేకుండా ఖాళీగా ఉంది. ఇప్పుడు రిలయన్స్ ఇండస్ట్రీస్ అమెరికన్ అనుబంధ సంస్థ దీన్ని కొనుగోలు చేసింది. రాబర్ట్ పెరా కొన్న ధర కంటే తక్కువకు దీన్ని విక్రయించడం గమనార్హం. 2023 ఆగస్టులో ముఖేష్ అంబానీ మాన్హాటన్ లోని వెస్ట్ విలేజ్ లో ఉన్న తన 9 మిలియన్ డాలర్ల నివాసాన్ని విక్రయించారు. ఆ తర్వాత రెండేళ్ల అనంతరం మళ్లీ ఇప్పుడు న్యూయార్క్‌లో భవంతిని కొనుగోలు చేయడం విశేషం. పెరా ఈ భవనాన్ని 2021లోనే 25 మిలియన్ డాలర్లకు అమ్మకానికి పెట్టారు. కానీ ఇప్పుడు ముఖేష్ అంబానీ 17.4 మిలియన్ డాలర్లకే దీన్ని దక్కించుకున్నారు.

## నాణ్యతలో ఇన్ని ఉల్లంఘనలా..: బోయింగ్‌కు ఎఫ్ఏఏ మళ్లీ ఫైన్



ప్రముఖ వైమానిక రంగ దిగ్గజం బోయింగ్‌కు అమెరికా నియంత్రణ సంస్థ ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ మరో సారి ఫైన్ విధించింది. భద్రతకు సంబంధించిన చాలా ఉల్లంఘనలను గుర్తించడంతో దాదాపు 3.1 మిలియన్ డాలర్లు (రూ.27.36 కోట్లు) చెల్లించాలని ఆదేశించింది. ఈ ఉల్లంఘనలు మొత్తం సెప్టెంబర్ 2023 నుంచి ఫిబ్రవరి 2024 లోపు చోటు చేసుకున్నవి. అలాస్కా ఎయిర్‌లైన్స్ డోర్ ఊడిపోవడం సహా చాలా సంఘటనలున్నాయి.వాషింగ్టన్‌లోని రెంటాన్ ఫ్యాక్టరీలో నిర్వహించిన దర్యాప్తులో క్వాలిటీ సిస్టమ్స్‌లో వందల ఉల్లంఘనలు గుర్తించినట్లు ఎఫ్ఏఏ ప్రకటనలో పేర్కొంది. ఇక కెన్సాస్‌లోని బోయింగ్ (%దీశీవఱఅస్త్ర%) సబ్‌కాంట్రాక్ట్ సంస్థ స్పిరిట్ ఏరోసిస్టమ్స్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొందని చెప్పింది. రెండు విమానాలు ఎగిరేందుకు అయోగ్యమైనవిగా గుర్తించినట్లు పేర్కొంది. ఇక నాణ్యతలేని విమానానికి ధ్రువీకరణ వచ్చేట్లు సంతకం చేయాలని ఒత్తిడి చేసినట్లు గుర్తించారు. ఈ పెనాల్టీపై స్పందించేందుకు బోయింగ్‌కు 30 రోజుల గడువు ఉంది. ఈ ఏడాది జూన్‌లో 'అమెరికా నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్' 17 నెలల పాటు నిర్వహించిన దర్యాప్తు నివేదికను విడుదల చేసింది. దీనిలో బోయింగ్ (%దీశీవఱఅస్త్ర%) తయారీ, భద్రతా పర్యవేక్షణలో చాలా లోపాలు ఉన్నా.. ఎఫ్ఏఏ తనిఖీలు, ఆడిట్స్ ఏమాత్రం ప్రభావం చూపలేదని పేర్కొంది. ఫలితంగానే అలాస్కా ఎయిర్‌లైన్స్ ఘటన చోటు చేసుకొందని వెల్లడించింది. జనవరి 2024 ఘటన విచారకరమని బోయింగ్ ఓ ప్రకటనలో పేర్కొంది. తమ భద్రతా ప్రమాణాలను బలోపేతం చేసుకొంటామని పేర్కొంది. నాణ్యత, బాధ్యతలకు సంబంధించి చర్యలు చేపడతామని చెప్పింది.

## జీఎస్టీ సంస్కరణలు దీపావళి ముందే..



కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న జీఎస్టీ సంస్కరణలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి ప్రశంసించారు. ఇది దేశంలోని ప్రతి పౌరుడికీ భారీ విజయమని ఆమె అభివర్ణించారు. చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. దీపావళి పండుగకు ముందు జీఎస్టీ సంస్కరణల అమలు ఎందుకన్నదానిపైనా ఆర్థిక మంత్రి వివరణ ఇచ్చారు. భారతదేశంలోని ప్రతి రాష్ట్రానికి వారి సొంత పండుగలు ఉంటాయన్న నిర్మలా సీతారామన్.. దీపావళి పండుగకు ముందు జీఎస్టీ సంస్కరణల అమలును ప్రారంభించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాలకు ముందే నిర్ణయించినట్లు నిర్మలా సీతారామన్ చెప్పారు.చెన్నై సిటిజన్స్ ఫోరం నిర్వహించిన 'ట్యాక్స్ రిఫార్మ్ ఫర్ రైజింగ్ భారత్' కార్యక్రమంలో ఆమె ప్రసంగిస్తూ, దేశ ప్రజలు ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి నిద్రపోయే వరకు అన్ని ఉత్పత్తులపైనా జీఎస్టీ ప్రయోజనకరమైన ప్రభావం ఉంటుందని ఆమె అన్నారు.జీఎస్టీ కింద గతంలో 12 శాతం పన్ను విధించిన 99 శాతం వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తగ్గించినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా ఇప్పటివరకు ఉన్న శ్లాబులను రెండు శ్లాబులకే జీఎస్టీ కౌన్సిల్ కుదించింది. ఇకపై 5, 28 శాతం పన్ను శ్లాబులు మాత్రమే కొనసాగనున్నాయి. తాజా జీఎస్టీ సంస్కరణలు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్నాయి.

# రికార్డు స్థాయిలో బంగారం ధర

### రూ.1.13 లక్షల స్థాయిలో 10 గ్రాముల ధర

### దిక్కుతోచని స్థితిలో కొనుగోలుదారులు

### ఆభరణాల క్రయవిక్రయాలపై ప్రభావం

### అంతర్జాతీయ సమీకరణాలు మారితేనే తగ్గే అవకాశం



పసుపు వర్ణంలో ధగధగా మెరిసిపోయే బంగారాన్ని ఇష్టపడని వారెవరుంటారు? కానీ, దాని ధర చూస్తేనే షాక్ కొట్టినంత పనవుతోంది. బంగారం ధర రికార్డు స్థాయికి పెరగటంతో ఆభరణాలు కొనుగోలు చేయలేక సాధారణ మధ్యతరగతి వినియోగదారులు దిక్కుతోచని స్థితిని ఎదుర్కొంటున్నారు. విక్రయాలు తగ్గిపోయి నగల వ్యాపారులూ ఇబ్బందులు పడుతున్నారు. దేశీయ మార్కెట్లో 10 గ్రాముల బంగారం (24 క్యారెట్లు) ధర రూ.1.13 లక్షలకు మించిన విషయం విదితమే. 22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) రూ.లక్షను మించి ధర పలుకుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు (28.35 గ్రాములు) ధర రికార్డు స్థాయిలో 3,600 డాలర్లను మించింది. కొంతకాలం క్రితం 3,000 డాలర్లే అధిక ధర అనుకుంటే... సునాయాసంగా ఆ స్థాయిని అధిగమించింది. అనూహ్యంగా ఏడాదిలోనే 40 శాతానికి పైగా ధర పెరిగింది. గత ఆరు నెలలుగా 24 క్యారెట్ల బంగారం ధర (10 గ్రా) రూ.95,000–రూ.1,00,000 ఉన్నప్పుడు అదే ఎక్కువ అనుకున్నారు. ఏదో ఒక సమయంలో దిగివస్తుందని, రూ.80,000–రూ.85,000 మధ్యకు వచ్చినప్పుడు కొనుగోలు చేయొచ్చని ఎంతో మంది ఆశించారు. అలాంటి ఆశలను అడియాసలు చేస్తూ ధర మండిపోయింది. బంగారం తగ్గుతుందా లేక ఇంకా పెరుగుతుందా? ఏం చేస్తే మేలు– అనే సందేహాలు వినియోగదారుల మదిని తొలుస్తున్నాయి. మున్ముందు బంగారం కొనలేని పరిస్థితి ఎదురవుతుందేమోనని ఆందోళన చెందుతున్నారు.



**ఎన్నో కారణాలు**

అంతర్జాతీయ సమీకరణాలే బంగారం ధర పెరగటానికి ప్రధాన కారణం. కొవిడ్–19 తర్వాత ధర పెరగటం మొదలైంది. రష్యా– ఉక్రెయిన్ యుద్ధంతో ఈ పెరుగుదల వేగం పుంజుకుంది. మధ్యప్రాచ్యంలో అశాంతి, అంతర్జాతీయంగా ఆర్థిక వ్యవస్థల మందగమనం, ముడి చమురు ధరలో హెచ్చుతగ్గులు... బంగారం ధరకు ఊతం కల్పించాయి. అమెరికాలో వడ్డీ రేట్లు, సుంకాల విధింపు తదితర అంశాలూ తెరమీదకు వచ్చాయి. యూఎస్ ఆర్థిక వ్యవస్థ మీద విశ్వాసం సన్నగిల్లి యూఎస్ బాండ్ల నుంచి తమ సొమ్మును వివిధ దేశాలు వెనక్కి తీసుకోవటం ప్రారంభించాయి. ఇదే సమయంలో వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు గతంలో ఎన్నడూ లేనంత అధికంగా బంగారం కొంటున్నాయి. మరోపక్క, వివిధ దేశాల్లో గోల్డ్ ఈటీఎఫ్ (ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్) పథకాలు.. రిటెయిల్, సంస్థాగత మదుపరుల నుంచి పెద్దఎత్తున పెట్టుబడులు సమీకరిస్తున్నాయి. అనుకోకుండా గోల్డ్ ఈటీఎఫ్ పథకాల నుంచీ బంగారానికి గిరాకీ పెరిగిపోయింది. ఈ పరిస్థితుల్లో బంగారం ధర పెరగటమే కానీ, కిందకు దిగిరావటం లేదు.

**మదుపరులు ఏం చేయాలి?**

దీర్ఘకాలిక పెట్టుబడి పెట్టాలనే ఆలోచన ఉన్న మదుపరులు ధర బాగా తగ్గటం కోసం ఎదురుచూడకుండా వీలైనప్పుడు కొంచెం కొంచెం బంగారం కొనుగోలు చేయటం మేలని ఆర్థిక సలహాదారులు సూచిస్తున్నారు. ధర ఎక్కువగా ఉన్నప్పుడు స్వల్ప మొత్తాల్లో, తగ్గినప్పుడు ఎక్కువగా బంగారం కొనటం ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన వ్యూహం అవుతుందని తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ధరతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ తమ పెట్టుబడుల్లో కొంత సొమ్మును బంగారంపై పెట్టుబడికి కేటాయించటం మేలని పీఎల్ క్యాపిటల్ డైరెక్టర్ సందీప్ రాయ్‌చూర అభిప్రాయపడ్డారు. యూఎస్‌లో ద్రవ్యోల్బణం, ఉద్యోగాల సమాచారం స్వల్పకాలంలో బంగారం ధరను ప్రభావితం చేస్తాయని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ ఉపాధ్యక్షుడు జతీన్ త్రివేది వివరించారు. బంగారం ధర ఇప్పటికే బాగా పెరిగినప్పటికీ, ఇప్పటికిప్పుడు దిగివచ్చే సంకేతాలు లేవని పేర్కొన్నారు. వచ్చే కొంతకాలం పాటు ధర పైపైకి ఎగబాకుతుందని స్పష్టమవుతోంది. ధర బాగా తగ్గాలంటే అంతర్జాతీయంగా ఎన్నో మార్పులు రావాలి. అప్పటివరకూ బంగారం ధరల మంట కొనసాగుతూనే ఉంటుంది.

## ఇంకా పెరుగుతుందా?

బంగారం ధర ఇప్పటికే అందనంత ఎత్తుకు చేరింది. స్వల్పకాలంలో ఇంకా ఎక్కువ పెరగటం కష్టమని పెట్టుబడి వ్యవహారాల నిపుణులు పేర్కొంటున్నారు. తక్కువ సమయంలోనే 24 క్యారెట్లు/ 10 గ్రాముల ధర రూ.1.5 లక్షలకు పెరిగినా ఆశ్చర్యం లేదనే అభిప్రాయమూ వినిపిస్తోంది. డి–డాలరైజేషన్ ప్రయత్నాలు, ట్రంప్ సుంకాలూ బంగారం ధర కిందకు దిగిరాని పరిస్థితిని కల్పిస్తున్నాయని అంటున్నారు. ధర పెరగటానికి ప్రధాన కారణమే రష్యా–ఉక్రెయిన్ యుద్ధం అయినప్పుడు, అది ముగియకుండా ఎలా దిగివస్తుందనే ప్రశ్న తలెత్తుతోంది. తాజాగా జపాన్, ఫ్రాన్స్, నేపాల్ దేశాల్లో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలూ పసిడిపై ప్రభావం చూపుతున్నాయి. ధర తగ్గకపోగా స్వల్పకాలంలో ఇంకొంత పెరిగే వీలుందని విశ్లేషిస్తున్నారు. ఔన్సు బంగారం ధర 3,800 డాలర్ల వరకూ పెరిగి... ఆ తర్వాత కొంత దిగిరావచ్చని అంచనా వేస్తున్నారు.



## డీజిల్‌లో ఐసోబుటనాల్: కేంద్రమంత్రి కీలక ప్రకటన

ఇప్పటి వరకు ఈ20 పెట్రోల్ గురించి చెప్పిన నితిన్ గడ్కరీ.. తాజాగా ఐసోబుటనాల్ గురించి పేర్కొన్నారు. డీజిల్‌లో 10 శాతం ఐసోబుటనాల్‌ను కలపడానికి ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కృషి చేస్తోందని కేంద్ర రవాణా శాఖమంత్రి అన్నారు. ఇండియా షుగర్ అండ్ బయో–ఎనర్జీ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ వార్షిక సమావేశంలో నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. డీజిల్‌లో పదో వంతు ఇథనాల్‌ను కలపడంపై జరిగిన ట్రయల్స్ విజయవంతం కాలేదు. కాబట్టి దీనికి ప్రత్యామ్నాయంగా.. ఐసోబుటనాల్ మిశ్రమం ఉపయోగించాలని అన్నారు. ఐసోబుటనాల్ అనేది మండే లక్షణాలతో కూడిన ఆల్కహాలిక్ సమ్మేళనం. దీనిని డీజిల్‌తో పాటు ఉపయోగించడం వల్ల ప్రయోజనాలు ఉంటాయని ఆయన అన్నారు.

## మూడేళ్లకే ముగిసిన ప్రస్థానం!..

### వెబ్‌సైట్‌లో కనిపించిన బైక్ ఇదే..

సుజుకి మోటార్‌సైకిల్ ఇండియా తన లైనప్ నుంచి కటన బైకును నిలిపివేసింది. దీనిని కంపెనీ తన అధికారిక వెబ్‌సైట్ తొలగించింది. 2022 జులైలో ప్రారంభమైన ఈ బైక్ లేటెస్ట్ రెట్రో డిజైన్ రైడర్లను ఆకట్టుకుని.. మంచి అమ్మకాలను సాధించగలిగింది. అయితే కాలక్రమంలో ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇవ్వడంలో విఫలమైంది. దీంతో అమ్మకాలు గణనీయంగా క్షీణించాయి. దీంతో దేశంలో అరంగ్రేటం చేసిన మూడేళ్లలోనే మార్కెట్‌కు దూరమైందని తెలుస్తోంది. రూ.13.61 లక్షలు (ఎక్స్–షోరూమ్) ధరతో, కటనను కంప్లీట్లీ నాక్డ్ డౌన్ మార్గం ద్వారా భారతదేశంలోకి వచ్చిన ఈ బైకును కంపెనీ ఎందుకు తొలగించిందనే విషయాన్ని అధికారికంగా వెల్లడించలేదు. కానీ ఆదరణ తగ్గడమే దీనికి కారణమని తెలుస్తోంది. ఈ బైక్ 999 సీసీ లిక్విడ్–కూల్డ్, ఇన్‌లైన్ ఫోర్–సిలిండర్ ఇంజిన్‌తో 11,000 rpm వద్ద 150 bhp, 9,250 rpm వద్ద 106 Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. సుజుకి ఇప్పుడు కటన బైకును తొలగించడంతో.. పెద్ద బైక్ పోర్ట్‌ఫోలియోలో ప్రస్తుతం మూడు మోడళ్లు ఉన్నాయి. అవి హయబుసా (రూ. 16.90 లక్షలు), జీఎస్ఎక్స్–8ఆర్ (రూ. 9.25 లక్షలు), వీ–స్ట్రోమ్ 800డీఈ (రూ. 10.30 లక్షలు).





# ఎన్డీడీబీ ఒప్పందంతోనే డెయిరీకి పునర్జీవం

- ఎన్డీడీబీ ఒప్పందంలో ఎలాంటి దాపరికం లేదు: చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి
- బకాయి పాల బిల్లుల కోసం రూ.10 కోట్లు చెల్లించేందుకు సిద్ధమన్న ఎన్డీడీబీ
- మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి వ్యాఖ్యలపై చర్చ
- వాడీవేడిగా సాగిన సర్వసభ్య సమావేశం

**రాజపేట/హయత్‌నగర్, మార్చి 3 (తొలివెలుగు న్యూస్) :** పాడి రైతులు, ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్డీడీబీ)తో ఒప్పందం తప్పనిసరి అని నార్మూల్ మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి తెలిపారు. మంగళవారం హయత్‌నగర్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఈ అంశంపై సభ్యుల మధ్య రసవత్తర చర్చ జరిగింది. సర్వసభ్య సమావేశం నిర్వహించాలంటూ 234 మంది సొసైటీ చైర్మన్లు ఎండీకి నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అడిట్ నివేదికలు, చిట్యాల భూ కొనుగోలు అంశాల్లో అవకతవకలు లేవని తెలిపారు. బ్యాంకు రుణాల కోసమే లాభాలు చూపామని, ఎన్డీడీబీతో ఒప్పందం సంస్థకు నష్టం కలిగించే అవకాశముందని అభిప్రాయపడ్డారు. ఇక పలువురు సొసైటీ చైర్మన్ లు ఐదున్నర నెలలుగా పాల బిల్లులు చెల్లించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలను పక్కన పెట్టి వెంటనే రైతులకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అందరూ రాజీనామా చేయాలని హెచ్చరించారు. గత పాలకవర్గాల అక్రమాలపై విచారణ జరపాలని, చైర్మన్‌ను రైతులే నేరుగా ఎన్నుకునేలా బైలాను సవరించాలని సూచించారు. సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ చైర్మన్ మధుసూదన్ రెడ్డి 2015-16 వరకు లాభాల్లో ఉన్న సంస్థ తర్వాత నష్టాల్లోకి ఎందుకు వెళ్లిందో ఆలోచించాలన్నారు. అవినీతిపై తాను ఎక్కడైనా ప్రమాణానికి సిద్ధమని, మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎన్డీడీబీతో ఒప్పందంలో ఎలాంటి దాపరికం లేదని, ఒప్పందం కుదిరిన వెంటనే రైతుల బకాయి పాల బిల్లుల చెల్లింపుల కోసం రూ.10 కోట్లు ఇవ్వడానికి ఎన్డీడీబీ అంగీకరించినట్లు తెలిపారు. సంస్థ ప్రతినిధి సామ మహిపాల్ రెడ్డి ఒప్పంద పత్రాల వివరాలను సమావేశంలో చదివి వినిపించారు. మార్చి నెలాఖరుకు ఒప్పందం పూర్తి అవుతుందని, పాడి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చైర్మన్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంస్థ ఎండీ కాటిపల్లి లింగారెడ్డి, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆదుకున్న 'ప్రధానమంత్రి బీమా'

- మృతుడి భార్యకు రూ. 2 లక్షల చెక్కు అందజేత



**రాజపేట, మార్చి 3 (తొలివెలుగు న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ఓ పేద కుటుంబానికి అండగా నిలిచింది. మండలంలోని నెమిల గ్రామానికి చెందిన పాల సిద్ధులు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా, ఆయన నామిని (భార్య) పాల స్వాతికి మంజూరైన రూ. 2 లక్షల బీమా చెక్కును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ రవితేజ మాట్లాడుతూ.. మృతుడు ఈ పథకం కింద నమోదై ఉండటంతో, అవసరమైన పత్రాలను సమర్పించిన వెనువెంటనే బీమా సొమ్ము మంజూరైందని తెలిపారు. గ్రామ సర్పంచ్ పులి రాజు చేతుల మీదుగా ఈ చెక్కును బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజపేటలో రంగుల కేళి.. హోలీ సంబరాల్లో మునిగితేలిన జనం

- వయోభేదం లేకుండా వేడుకల్లో పాల్గొన్న అన్ని వర్గాల ప్రజలు
- గాంధీ చౌక్ వద్ద నృత్యాలతో సందడి

**రాజపేట, మార్చి 3 (తొలివెలుగు న్యూస్) :** హోలీ పండుగ సందర్భంగా రాజపేట మండలంలో రంగుల సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకున్నారు. మండల కేంద్రంలో సర్పంచ్ కోయ మధు ఆధ్వర్యంలో హోలీ వేడుకలు సంతోషకర వాతావరణంలో సాగాయి. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు, యువకులు, మహిళలు, వివిధ కులాలు, మతాలకు చెందినవారు, ఉద్యోగులు, వ్యాపారులు, రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, పోలీసులు అందరూ కలిసి రంగుల పండుగలో పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐ లింగారెడ్డి, ఎస్ఐ మైసయ్యతో పాటు పోలీసు సిబ్బందికి గ్రామస్తులు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసులు కూడా ప్రజలతో మమేకమై సంబరాల్లో పాల్గొనడం విశేషంగా నిలిచింది. డప్పు వాద్యాల మధ్య యువత నృత్యాలు చేస్తూ ప్రధాన వీధుల్లో ఊరేగింపుగా సాగారు. బాణాసంచా కాల్చి హర్షధ్వానాలతో పండుగను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. మహాత్మా గాంధీ కూడలి వద్ద ప్రత్యేక నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. మొత్తంగా రాజపేటలో హోలీ పండుగ సఖ్యత, సామరస్యానికి ప్రతీకగా నిలిచింది.



# గ్రహణం వేళ.. బోసిపోయిన యాదగిరి కొండ



- గ్రహణం కారణంగా ఆలయం మూసివేత
- నిర్మానుష్యంగా క్యూలైన్లు, విష్ణుపుష్కరిణి

**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 3 (తొలివెలుగు న్యూస్):** సంపూర్ణ చంద్రగ్రహణం పురస్కరించుకొని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మంగళవారం పూర్తిగా మూసివేయబడింది. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా గర్భాలయాన్ని మూసివేయడంతో భక్తుల రాక నిలిచిపోయింది. ఎప్పుడూ భక్తులతో కిటకిటలాడే ఆలయ పరిసరాలు, క్యూలైన్లు, విష్ణు పుష్కరిణి ప్రాంతం భక్తులు లేక నిర్మానుష్యంగా మారాయి. గర్భాలయం, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, తలనీలాల కళ్యాణకట్ట వంటి ప్రాంతాలు పూర్తిగా వెలవెలబోయాయి. అన్నదాన సత్రం, లడ్డు - పులిహోర ప్రసాదాల తయారీ విభాగాలు తాత్కాలికంగా మూసివేయబడ్డాయి. ఆలయ పరిసరాల్లోని దుకాణ సముదాయాలు కూడా బంద్ అయ్యాయి. నిరంతరం భక్తుల సందడితో కళకళలాడే యాదాద్రి కొండ, గ్రహణం కారణంగా ప్రశాంత వాతావరణాన్ని సంతరించుకుంది. తులసి కాటేజీలోని వసతి గదులు ఖాళీగా మారగా, రోజువారీ ఆరాధనలు, వ్రతాలు నిలిచిపోవడంతో దేవస్థానం ఆదాయంపై కూడా ప్రభావం పడినట్లు తెలుస్తోంది. గ్రహణం ముగిసిన అనంతరం శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి ఆలయాన్ని తిరిగి భక్తులకు తెరవనున్నట్లు అధికారులు తెలిపారు.





# నాయకత్వ లక్షణాలకు స్వపరిపాలన దోహదం



- రఘునాథపురం బడిలో స్వపరిపాలన సందడి
- ప్రజాప్రతినిధులుగా మారి పాలన సాగించిన వైనం

**రాజపేట, మార్చి 3 (తొలివెలుగు న్యూస్):** రాజపేట మండలంలోని ఎస్ఎస్ఎన్ఎం పాఠశాల, రఘునాథపురంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సాగిన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాఠశాలను సందర్శించి నిర్వహణ విధానాలు, పోస్టుల పనిభారాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి గెజిటెడ్ హెచ్ఎం మనోజ్‌కుమార్ మాట్లాడుతూ.. ఒక వ్యవస్థను సమర్థవంతంగా నడిపించడానికి స్వయం పరిపాలన దినోత్సవం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ విధమైన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందడమే కాకుండా బాధ్యతాయుతంగా పనిచేసే అవకాశాలు కలుగుతాయని అన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ హోదాలను స్వీకరించి విధులను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా కే. సాధప, విద్యామంత్రిగా ఎం. అజయ్, ఎంపీగా బీ. సాయితేజ, ఎమ్మెల్యేగా టీ. అశ్విత, కలెక్టర్‌గా బీ. స్రవంతి, డీఈఓగా బీ. నవ్య, సర్పంచ్‌గా కే. తేజ బాధ్యతలు చేపట్టారు. ఉపాధ్యాయులు శివరామకృష్ణ, శ్రీనివాసచారి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, జయప్రద, సునీత, సమ్మిరెడ్డి, శ్రీహరి, సుబ్బరాజు, స్వప్న, యాదయ్య, సరిత, బాలకృష్ణ, కృష్ణమూర్తి, మనీషా, భవాని, షబ్రిన్, శ్రీవాణి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# యాదాద్రి ఆలయ ద్వారాల మూసివేత

- నేడు పునఃప్రారంభం కానున్న నిత్య కైంకర్యాలు
- ఉదయాన్నే సంప్రోక్షణ అనంతరం దర్శనాలు

**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 3 (తొలివెలుగు న్యూస్) :** సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మంగళవారం ఆలయ ద్వారాలను అర్చకులు మూసివేశారు. యాదాద్రి ప్రధాన ఆలయంతో పాటు పాతగుట్ట ఆలయాన్ని కూడా భక్తుల దర్శనాలకు తాత్కాలికంగా నిలిపివేశారు. అలయ అర్చకుల వివరాల ప్రకారం, తెల్లవారుజామున 3 గంటల నుంచే నిత్య కైంకర్యాలు ప్రారంభించి సుప్రభాతం, బాలభోగం, ఆరాధన తదితర కార్యక్రమాలను పూర్తి చేశారు. అనంతరం ఉదయం 7 గంటలకు గ్రహణం ప్రారంభం కావడంతో శాస్త్రోక్తంగా ఆలయాన్ని మూసివేసినట్లు తెలిపారు. గ్రహణం ముగిసిన అనంతరం బుధవారం ఉదయం గర్భాలయం, ఆలయ పరిసర ప్రాంతాల్లో సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించి తిరిగి నిత్య కైంకర్యాలు ప్రారంభించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరు వెంకటాచార్యులు, సురేంద్ర ఆచార్యులు, ఆలయ అధికారులు దోర్బల భాస్కర శర్మ, ఏఈఓ రఘు తదితరులు పాల్గొన్నారు.



# భళా రాజాపేట పోలీస్.. రంగుల కేళిలో ఖాకీల సందడి

- రంగులు పూసి శుభాకాంక్షలు తెలిపిన ఖాకీలు
- ఎస్ఐ లింగారెడ్డి బృందం రంగుల సందడి

**రాజపేట, మార్చి 3 (తొలివెలుగు న్యూస్) :** రాజపేట పోలీసు బృందం ఈసారి హోలీ పండుగను వినూత్నంగా, ఉత్సాహంగా జరుపుకుంది. ఎప్పుడూ విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే పోలీసులు, ఈసారి ప్రజలతో కలిసిమెలిసి రంగుల సంబరాల్లో పాల్గొనడం విశేషంగా నిలిచింది. ఎస్ఐ లింగారెడ్డి అనుమతితో ఉదయం సివిల్ డ్రెస్‌లో పోలీసులు రోడ్డుపైకి వచ్చి గ్రామస్తులకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కనిపించిన ప్రతి ఒక్కరికి వయోభేదం లేకుండా సాంప్రదాయ రంగులు పూస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. ఎలాంటి రసాయన రంగులు కాకుండా సహజ రంగులనే ఉపయోగించడం ద్వారా సురక్షిత వేడుకలకు ప్రాధాన్యత ఇచ్చారు. సుమారు నాలుగు గంటల పాటు గ్రామస్తులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న పోలీసుల ఉత్సాహం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం గ్రామస్తులు ఎస్సై లింగారెడ్డిని కలిసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ పోలీసు బృందాన్ని అభినందించి, ప్రజలతో కలిసి పండుగను జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. పోలీసులు-ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలపరిచేలా ఈ కార్యక్రమం సాగింది.

# నమిల గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీ చెల్లదు




**రాజపేట, మార్చి 3 (తొలివెలుగు న్యూస్) :** రాజపేట మండలంలోని నమిల గ్రామ కాంగ్రెస్ శాఖ నూతన కమిటీ చెల్లదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లా పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులకు ఎలాంటి సమాచారం లేకుండా ఈ నెల 2వ తేదీన ఏర్పాటు చేసిన నమిల గ్రామ శాఖ నూతన కమిటీ పార్టీ నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. అలాంటి కమిటీని పార్టీ గుర్తించబోదని, ప్రస్తుతం ఉన్న పాత కమిటీనే కొనసాగుతుందని వెల్లడించారు. పార్టీ ఆదేశాల ప్రకారం, నియమ నిబంధనల మేరకే గ్రామ శాఖ కమిటీలు ఏర్పాటు చేయబడతాయని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామ శాఖలు ఈ విషయాన్ని గమనించి పార్టీ విధానాలకు అనుగుణంగా వ్యవహరించాలని మహేందర్ గౌడ్ సూచించారు.



# ఎంగేజ్‌మెంట్ అయిన విషయం దాచిపెట్టిన హీరో..

## డేటింగ్ పేరుతో నన్ను మోసం చేశాడన్న మమతా మోహన్ దాస్

టాలీవుడ్ ప్రేక్షకులకు యమదొంగ సినిమాతో సుపరిచితురాలైన మమతా మోహన్‌దాస్ దక్షిణాది సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. కేవలం హీరోయిన్‌గా మాత్రమే కాకుండా గాయనిగా కూడా తన ప్రతిభను చాటుకున్నారు. మలయాళ చిత్రసీమలో కెరీర్ ప్రారంభించిన ఆమె, తర్వాత తెలుగు--తమిళ భాషల్లోనూ వరుస అవకాశాలు అందిపుచ్చుకున్నారు. తెలుగులో యమదొంగతో పాటు కృష్ణార్జున, హోమం వంటి చిత్రాల్లో నటించి మంచి ఆదరణ పొందారు. స్వచ్ఛమైన నటన, అందమైన స్క్రీన్ ప్రెజెన్స్, మృదువైన గాత్రం ఈ మూడు కలయిక ఆమెకు ప్రత్యేకమైన క్రేజ్‌ను తీసుకొచ్చాయి.అయితే కెరీర్ సక్సెస్‌ఫుల్‌గా సాగుతున్న సమయంలోనే మమత వ్యక్తిగత జీవితంలో తీవ్రమైన సవాళ్లు ఎదురయ్యాయి. 2009లో ఆమెకు మొదటిసారి క్యాన్సర్ నిర్ధారణ కావడం సినీ వర్గాలను షాక్‌కు గురిచేసింది. దీర్ఘకాల చికిత్స అనంతరం కోలుకుని మళ్లీ సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చారు. కానీ 2013లో మరోసారి అదే వ్యాధి తిరగబెట్టింది. అంతేకాదు, ఆమెకు విటిలిగో (బొల్లి) సమస్య కూడా తలెత్తింది. వరుస ఆరోగ్య సమస్యలు ఎదురైనా ఆమె ధైర్యం కోల్పోలేదు. తన అనుభవాలను పంచుకుంటూ క్యాన్సర్ సర్వైవర్‌గా అనేక మందికి ప్రేరణగా నిలిచారు. కొంత విరామం తర్వాత 2023లో విడుదలైన రుద్రాంగి సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చి తన రీ-ఎంట్రీని గుర్తుండిపోయేలా చేసుకున్నారు.ఇటీవల ప్రముఖ నటి సుహాసిని మణిరత్నం నిర్వహించిన ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న మమతా, తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అనేక విషయాలను బహిరంగంగా పంచుకున్నారు. ముఖ్యంగా ప్రేమ, డేటింగ్ విషయాల్లో ఎదురైన చేదు అనుభవాలు అభిమానులను కదిలించాయి. క్యాన్సర్ నిర్ధారణ తర్వాత జీవితాన్ని మరింత సానుకూలంగా చూడాలని, సాధారణ మహిళలా తన భావోద్వేగాలను అనుభవించాలని భావించానని ఆమె తెలిపారు. మలయాళ పరిశ్రమకు చెందిన ఓ ప్రముఖ నటుడు తనను డేటింగ్‌కు ఆహ్వానించాడని, కుటుంబ సభ్యుల అనుమతితో ఆ పరిచయాన్ని కొనసాగించానని చెప్పారు. అయితే ఆ వ్యక్తికి అప్పటికే మరొకరితో నిశ్చితార్థం జరిగిన విషయం తర్వాత తెలిసిందని వెల్లడించారు. ఈ విషయం తనను తీవ్రంగా కలిచివేసిందని, నమ్మకద్రోహం మానసికంగా కుంగదీసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మరో వ్యక్తితో పరిచయం ఏర్పడినా, అతను ప్రేమకంటే తన కెరీర్ ముఖ్యమని చెప్పడంతో ఆ బంధం కూడా ముగిసిపోయిందని తెలిపారు.ఈ అనుభవాలన్నీ తనకు జీవిత పాఠాలు నేర్పాయని, ఇప్పుడు తాను మరింత బలంగా మారానని మమతా చెప్పారు. వ్యాధులతో పోరాడి గెలవడమే కాకుండా, వ్యక్తిగత జీవితంలోని ఎదురు దెబ్బలను కూడా ధైర్యంగా ఎదుర్కొన్న ఆమె ప్రయాణం అనేక మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

# బాలీవుడ్‌ను వణికిస్తున్న బెదిరింపులు.. నటి హిమాన్షీకి ప్రాణహాని రూ.10 కోట్ల డిమాండ్!




బాలీవుడ్ ప్రముఖ నటి, గాయకురాలు హిమాన్షీ ఖురానాకు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ప్రాణహాని తలపెడతామనే హెచ్చరికలు రావడం ఇండస్ట్రీలో కలకలం రేపుతోంది. ఇంతకుముందు కూడా ఇలాంటి బెదిరింపులు బాలీవుడ్ ప్రముఖులకు వచ్చాయి. జీషన్ అక్తర్ అనే పేరుతో పంపిన ఈమెయిల్‌లో పది కోట్ల రూపాయలు ఇవ్వాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఒక వాయిస్ నోట్ ద్వారా నిందితుడు హిమాన్షీని బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన హిమాన్షీ వెంటనే మొహాలీ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా, అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పంజాబీ చిత్రం 'సద్దా హక్'తో వెలుగులోకి వచ్చిన హిమాన్షీ, బిగ్‌బాస్ సీజన్ 13 ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. కేవలం హిమాన్షీ మాత్రమే కాకుండా, ఇటీవల స్టార్ డైరెక్టర్ రోహిత్ శెట్టి, హీరో రణ్‌వీర్ సింగ్‌లకు కూడా ఇలాంటి చేదు అనుభవాలే ఎదురయ్యాయి. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన హ్యారీ బాక్సర్‌గా పరిచయం చేసుకున్న ఒక వ్యక్తి, వారిద్దరికీ వాట్సాప్ ద్వారా వాయిస్ మెసేజ్‌లు పంపుతూ బెదిరింపులకు పాల్పడ్డాడు. తన డిమాండ్‌లను నెరవేర్చకపోతే వారి వ్యక్తిగత సిబ్బందిని హతమారుస్తానని హెచ్చరించడం బాలీవుడ్ వర్గాల్లో ఆందోళనను పెంచుతోంది. వరుసగా సినీ ప్రముఖులే లక్ష్యంగా సాగుతున్న ఈ బెదిరింపుల వెనుక ఉన్న ముఠాలను పట్టుకునేందుకు పోలీసులు తమ విచారణను వేగవంతం చేశారు.

## రెడ్ కార్పెట్‌పై ఫోటోగ్రాఫర్‌కు వార్నింగ్ ఇచ్చిన ఆయేషా ఖాన్ ..



డ్యాన్సింగ్ క్వీన్‌గా పేరుగాంచిన ఆయేషా ఖాన్ ఓ ఫోటోగ్రాఫర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ముంబైలో జరిగిన ఎబ ్ఖ మీఖఅఅ స్పెషల్ స్క్రీనింగ్ సందర్భంగా ఈ ఘటన జరిగింది. స్క్రీనింగ్‌కు హాజరైన ఆయేషా రెడ్ కార్పెట్‌పై ఫోటోలకు పోజులు ఇస్తుండగా, కొందరు ఫోటోగ్రాఫర్లు ఆమెను వెనుక వైపు నుంచి వీడియో తీయడానికి ప్రయత్నించారు. ఇది గమనించిన ఆమె వెంటనే అసహనం వ్యక్తం చేస్తూ వారిని సున్నితంగా హెచ్చరించారు. "ఆప్ ఇజ్జత్ ఖుద్ కమాయేంగే, ఔర్ ఖుద్ హీ గవ్వాయేంగే... ప్లీజ్ మత్ కరియే, అచ్చా నహీ లగ్తా" అంటూ హిందీలో వ్యాఖ్యానించారు. అంటే "గౌరవాన్ని మీరే సంపాదించుకుంటారు... మీరే కోల్పోతారు... దయచేసి ఇలా చేయకండి, ఇది మంచిది కాదు" అనే అర్థం. ఆమె వ్యాఖ్యలు అక్కడున్న వారిని కాసేపు ఆలోచింపజేశాయి. సోషల్ మీడియా యుగంలో సెలబ్రిటీల వ్యక్తిగత గోప్యతను పట్టించుకోకుండా అసభ్యకర యాంగిల్స్‌లో ఫోటోలు తీయడం పెరిగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే విషయంపై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కూడా ఆయేషా స్పందిస్తూ "ఊప్స్ మూమెంట్స్ కోసం వెతకడం సరైంది కాదు" అని అభిప్రాయపడింది.



# 'స్వయంభూ' టీజర్‌పై చర్చ రగిలించిన నిఖిల్ పోస్ట్ ..

**ఎవరిని ఉద్దేశించి ఆ కామెంట్ చేశాడు**

టాలీవుడ్‌లో థ్రిల్లర్ సినిమాలతో తనకంటూ ప్రత్యేక మార్కెట్ సంపాదించుకున్న యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ ప్రస్తుతం భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ స్వయంభూ తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ ఇటీవల విడుదలై మంచి స్పందన దక్కించుకుంది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, యాక్షన్ ఎలిమెంట్స్‌తో టీజర్ ఆకట్టుకోవడంతో సోషల్ మీడియాలో ట్రెండ్ అయింది. అయితే టీజర్‌కు వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్‌తో పాటు మరో అంశం టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. టీజర్‌ను ఎఱ= క్వాలిటీలో మళ్లీ అప్‌లోడ్ చేసిన సందర్భంగా నిఖిల్ చేసిన ఒక కామెంట్ చర్చకు దారితీసింది. యూట్యూబ్ గ్లిట్జ్‌ల వల్ల టీజర్‌ను మళ్లీ అప్‌లోడ్ చేశాం అని పేర్కొన్న ఆయన, చివర్లో "రీసెంట్‌గా వచ్చిన ఒక సినిమాలా మా చిత్రంలో ఎలాంటి ఞ× వినియోగించలేదు అని స్పష్టంగా చెప్పడం విశేషంగా మారింది. ఈ ఒక్క కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది. నిఖిల్ ఎవరిని ఉద్దేశించి ఈ వ్యాఖ్య చేశారనే దానిపై నెటిజన్లు చర్చలు మొదలుపెట్టారు. ఇటీవల విడుదలైన కొన్ని సినిమాల్లో విజువల్ ఎఫెక్ట్స్, డీప్‌ఫేక్ టెక్నాలజీ, AI టూల్స్ వినియోగంపై విమర్శలు వచ్చిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యకు ప్రాధాన్యం పెరిగింది. దీంతో "నిఖిల్ ఏ సినిమాను టార్గెట్ చేశాడు?" అన్న ప్రశ్న సినీ వర్గాల్లో వినిపిస్తోంది. సినిమా ప్రమోషన్‌లో భాగంగా చేసిన కామెంట్ అయినా, ఇది ఇండస్ట్రీలో టెక్నాలజీ వినియోగంపై మరోసారి చర్చ మొదలయ్యేలా చేసింది. కొందరు నిఖిల్ పారదర్శకతను ప్రశంసిస్తుండగా, మరికొందరు ఇది అవసరం లేని పోలిక అని అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి టీజర్ కంటే ఎక్కువగా నిఖిల్ చేసిన ఈ AI వ్యాఖ్యే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.'స్వయంభూ' సినిమాపై ఇప్పటికే అంచనాలు పెరిగిన వేళ, ఈ వివాదం కూడా చిత్రానికి అదనపు ప్రచారం తీసుకువచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దర్శకబృందం మాత్రం కంటెంట్ క్వాలిటీ, విజువల్ గ్రాండియర్‌పైనే దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. రిలీజ్ డేట్‌పై త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

# ఒక్క డైలాగ్ నచ్చి సినిమా తీశా!

'కోర్ట్' సినిమాతో హిట్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు హర్ష్ రోషన్, శ్రీదేవి. వీరిద్దరూ 'బ్యాండ్‌మేళం' చిత్రంతో మరోమారు వెండితెరపై సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. సతీష్ జవ్వాజీ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కోన వెంకట్ నిర్మించారు. మార్చి 13న విడుదలకానుంది. వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్‌ను అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ సోషల్‌మీడియా ద్వారా విడుదల చేశారు. 'తాళికట్టడం కలిసి ఉండటం కోసమే అయితే.. మధ్యలో విడిచిపెట్టిన దానికి కాదురా..చిన్నప్పటి నుంచి నాతోనే ఉన్న వీడికి కట్టాలిరా' అని స్టోరీ నరేషన్ సందర్భంగా దర్శకుడు చెప్పిన డైలాగ్ నచ్చి ఈ సినిమాకు శ్రీకారం చుట్టానని నిర్మాత కోన వెంకట్ తెలిపారు. తెలంగాణ నేపథ్యంలో హృద్యమైన ప్రేమకథ ఇదని, ప్రతీ సీన్‌లో ఎమోషన్స్ పండాయని దర్శకుడు పేర్కొన్నారు. హార్ట్ టచింగ్ లవ్‌స్టోరీగా అందరిని ఆకట్టుకుంటుందని నాయకానాయికలు తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: విజయ్ బుల్గానిన్, రచన-దర్శకత్వం: సతీష్ జవ్వాజి.

